## సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

**రమేశ్ సింగ్ మరియు ఇంకొకరు**

***వర్సెస్***

**సింటా దేవి మరియు ఇతరులు**

**ఫిబ్రవరి 23, 1996**

(A.P అహమ్మద్ ,V. సుజాత V. మనోహర్, న్యాయమూర్తులు)

**మోటారు వాహనాల చట్టము, 1939/మోటారు వాహనాల చట్టము, 1988.**

పాత చట్టము ప్రకారము అప్పీలు చేయుటకు హక్కు – అట్టి చట్టాన్ని క్రొత్త చట్టము ప్రకారము రద్దు చేసిన అనంతరము , అట్టి హక్కు ఉంటుందా , సెక్షన్ 173 యొక్క నిబంధన ప్రకారము హక్కుదారు, నగదు జామీను చెల్లించకుండానే అప్పీలు చేయవచ్చును.

ఓరియంటల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ హల్ద్వాని వర్సెస్ ధన్ రామ్ సింగ్ మరియు ఇతరులు **[AIR 1990 అలహాబాద్ 104]** జస్వంత్ రావు వర్సెస్ కమలా బై మరియు మరొకరు **[AIR 1990MP 35]** ఆమోదించబడ్డాయి.

హుసైన్ కాసిమ్ దాదా వర్సెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రము [1953 SCR 987 at 991]; బొంబాయి రాష్ట్రము వర్సెస్ సుప్రీం జనరల్ ఫిలిమ్స్ ఎక్స్చేంజ్ లిమిటెడ్ ([1960] 3 SCR640 ); విఠల్ బై నరంగ్ భై పటేల్ వర్సెస్ కమిషనర్ ఆఫ్ సేల్స్ టాక్స్ , మధ్య ప్రదేశ్ మరియు నాగ్పూర్ ,[AIR (1967)SC 344] ఆధార పడబడినాయి.

**సివిల్ అప్పీలేట్ న్యాయ పరిధి** సివిల్ అప్పీలు నెం. 4255/1996

పాట్నా ఉన్నత న్యాయస్థానము యొక్క M.A.No. 252 of 1992 లో 11-10-1993 నాడు వెలువరింపబడిన తీర్పు పై ఈ అప్పీలు నివేదింపబడింది.

అప్పిలెంటు తరపున : శ్రీ A.K. పాండే మరియు R.P సింగ్

పరతివాదుల తరపున : శ్రీ విష్ణు మెహ్రా మరియు K.M.K నాయర్

న్యాయస్థానము చే ఈ క్రింది ఉత్తరువు వెలువరించబడింది.

ప్రత్యేక అనుమతి మంజూరు చేయబడింది.

మోటారు వాహనాలు చట్టము , 1988 దావా మోటారు వాహనాల చట్టము , 1939 (ఇక ముందు పాత చట్టముగా పిలుస్తాము) రద్దు చేయబడినప్పటికి కూడా వారికి మోటారు వాహనముల ఆపదల ట్రిబ్యూనల్ లో దరఖాస్తు చేయుటకు ఒసంగబడిన హక్కు ఇంకా ఉంటుందా ? అన్నది ఇక్కడ ఉదయించిన ప్రశ్న ? ఇంకొక విధంగా చెప్పాలంటే , పాత చట్టము రద్దు అయినప్పటికి కూడా , దాని ద్వారా ఒసంగబడి అప్పీలు చేయుటకు కలిగిన హక్కు ఇంకా చాలా మదిలో ఉంటుందా ? సంక్షిప్తంగా కేసు వాస్తవాలు ఏమంటే 27-5-1988 నాడు జరిగిన ఒక ప్రమాదము , పాత చట్ట ప్రకారము పరిహారము కొరకు దరఖాస్తు చేయుటకు దారి తీసింది. పరిహారము కొరకు దరఖాస్తు 23-12-1988 నాడు దాఖలు చేయబడింది. ఆ తరువాత క్రొత్త చట్టము 1-7-1989 నుండి అమలు లోకి వచ్చింది. పాత చట్ట ప్రకారం దరఖాస్తు చేయబడి పరిహారము కోరిన దరఖాస్తు 29-6-1992 నాడు , అంటే క్రొత్త చట్టము అమలు లోనికి వచ్చిన తరువాత పరిష్కరించబడింది. ఇది అప్పీలు చేసుకొనుటకు ఒక హక్కును కల్పించింది. పాత చట్టము ప్రకారము 25-09-1992 అప్పీలు దాఖలు చేయబడింది కానీ, ఉన్నత న్యాయస్థానము యొక్క ద్వి సభ్య ధర్మాసనము, సెక్షన్ 173 యొక్క నిబంధన ప్రకారము, అప్పిలెంటు నగదు జామీను చెల్లించలేదన్న మిషతో , ఆక్షేపించబడిన ఉత్తరువులను సవాలు చేస్తూ చేసిన అప్పీలును కొట్టి వేసింది. క్రొత్త చట్టము నందు 173 వ నియమము , మనకు సంభందించినంత వరకు ; ఈ క్రింది విధంగా చదువబడుతుంది.

“ నియమము 173 అప్పీళ్ళు: (1) ఉపనియమము (2) యొక్క నిబంధనలకు లోబడి : పరిహారమును మంజూరు చేయబడు ట్రిబ్యునల్ల ఆదేశములను ఎవరైనా సవాలు చేయదలుచు కున్నట్లయితే : అట్టి ఆదేశములు జారీ చేసిన తేదీ నుండి ముప్పై దినముల లోపల ఉన్నత న్యాయస్థానమునకు అప్పీలు చేసుకొనవచ్చును. ఏ వ్యక్తి అయితే అప్పీలు చేయదలచుకున్నాడో, ఎవరైతే ఆ ఉత్తరముల ప్రకారము డబ్బు చెల్లించవలసి వస్తున్నదో, అతను ఉన్నత న్యాయస్థానము నందు ఇరువై అయిదు వేల రూపాయలు కానీ , మంజూరు చేయబడిన మొత్తములో సగము కానీ , అది తక్కువ అయితే నగదు జామీనుగా, జమ చేస్తే తప్ప, అట్టి అప్పీలును ఉన్నత న్యాయస్థానము స్వీకరించరాదు.”

నిజానికి, నిబంధనల ప్రకారము జమచేయ వలసిన , నగదు జామీను మొత్తాన్ని, అప్పీలుదారు జమ చేయలేదు. కాబట్టి ఉన్నత న్యాయస్థానము, అప్పీలు విచారించుటకు అర్హత లేనిదానిగా భావించి, అట్టి అప్పీలు కొట్టివేసింది. అట్టి ఉన్నత న్యాయస్థానము యొక్క ఉత్తరువులను సవాలు చేస్తూ ఈ అప్పీలు మా ముందుకు తేబడింది.

మేము అప్పిలెంటు న్యాయవాది గారి వాదనలు విన్నాము మరియు క్రొత్త , పాత చట్టములకు సంబంధించిన విధానాలను పరిశీలించినాము. ఇట్లు పరిశీలించినప్పుడు , అప్పిలెంటు నగదు జామీను, జమ చేయ వలసిన అవసరము ఉన్నదా అన్న ప్రశ్నను మా దృష్టిలో ఉంచుకున్నాము. ఇచ్చట, నియమము 217 యొక్క ఉపనియమము (4) , జనరల్ క్లాజుల చట్టము యొక్క 6 వ నిబంధనను ఎప్పుడు అనుసరిస్తుందని చెప్పదలచుకున్నాము. ఈ సందర్భములో క్రొత్త చట్టము నందలి 27(4)వ నిబందన మరియు జనరల్ క్లాజుల చట్టములోని నిబందన 6ను ఇచ్చట చదువుటకు సేకరించదలచాము.

“నిబంధన 217(4) ఒక ప్రత్యేక విషయాన్ని ఈ సెక్షనులో ప్రస్తావించుట వలన అది జనరల్ క్లాజుల చట్టము 1897(10 ఆఫ్ 891)లో 6 నిబంధనను పక్షపాతముగా అనుసరిస్తుందనిగని దానిపైన ఎట్టి విధంగా ప్రభావితము చేస్తాయని గాని అనలేము”

“నిబంధన 6: రద్దు చేయుటవలన ప్రభావము : ఎచ్చుతనైనా ఈ చట్టము కానీ , ఏదైనా కేంద్ర చట్టముగని, నిబ్నంధానాలుకని , ఈ చాటము అమలు లోనికి వచ్చిన అనంతరము , ఈ తరువాత ఏదైన చట్టాన్ని రద్దు చేసినట్లైతే, ఏదైనా ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యము ఉంటే తప్ప, అట్టి రద్దు;

a) రద్దు చేయబడినప్పుడు అమలు లేని కానీ ప్రస్తుత అమలు లేని చట్టము కానీ , పునరుద్దరించబడదు.

b) రద్దు చేయబడిన చట్టము ప్రకారము చేసిన ఎట్టి కార్యక్రమము పై గాని ఇది ప్రభావము చూపదు.

c) రద్దు చేయబడిన చట్ట ప్రకారము పొందిన ఎట్టి హక్కుగాని , ప్రత్యేక సౌకర్యముగాని , భాధ్యతగాని పొందిన వాటి పై ఇది ప్రభావము చూపించదు.

d) రద్దు చేయబడిన చట్ట ప్రకారము విడించబడిన జరిమానానికి , జప్తుగాని , సంబంధిత నేరములు చేయుట వలన గాని విధించబడిన శిక్షల పైన ఎట్టి ప్రభావము చూపించదు.

e) ఇది ఎట్టి పరిశీదనను గాని , చట్ట ప్రకారము చేపట్టిన చర్యలను కానీ ; దాని నుండి ఉపశమనము పొందగలిగిన హక్కుల నుండి గాని , ప్రత్యేక సౌకర్యముల పై గాని , భాధ్యతల పై గాని , అర్హతల పై గాని , జరిమానాల పై గాని , శిక్షల పై గాని , పైన పేర్కొనబడిన విధంగా ఎలాంటి ప్రభావము చూపదు.

రద్దు చేయబడిన చట్టము గాని నియమము గాని , అవి రద్దు చేయబడినట్లు తలచుకుండానే , ఏ పరిశోధన గాని , న్యాయపరమైన చర్యలు గాని , దాని నుండి ఉపశమనము పొందుటకు చేసిన

ప్రయత్నము గాని , అనియు కొనసాగించవచ్చును మరియు జరిమానా కానీ , జప్తులు కానీ శిక్షలు గాని విధించవచ్చును.

కొత్త చట్టము స్పష్టంగా గాని , అవసరమైన సూచనల ద్వారా గాని, సంబంధిత నియమాకాలను పునర్విమర్శి చేయజాలదని ఒక్క మాటలో చెప్పవచ్చును.

అలహాబాదు ఉన్నత న్యాయస్థానము మరియు మధ్యప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము AIR 1990 MP 354, నందు, ఈ సందర్భములలో , సెక్షన్ 173 యొక్క మొదటి నిబందన ప్రకారము నగదు జామీను చెల్లించకుండా, అప్పీలు చేసుకొను హక్కు ప్రభావితము కాలేదని తీర్పు చెప్పింది. కానీ ఇచ్చట సవాలు చేయబడిన తీర్పు వేరొక విధమైన రీతిలో అభిప్రాయపడింది. కాబట్టి ఈ వివరము పరిష్కరింపబడాల్సి ఉంది. మా యొక్క దృష్టి యందు ఇచ్చట నిర్ణయించాల్సిన విషయము ఈ క్రింది మూడు తీర్పులలో పూర్తిగా పరిష్కరింపబడింది. అని హుసైన్ కాసిమ్ దాదా వర్సెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రము [1953 SCR 987 at 991]; బొంబాయి రాష్ట్రము వర్సెస్ సుప్రీం జనరల్ ఫిలిమ్స్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్ ([1960] 3 SCR640 ); విఠల్ బై నరంగ్ బై పటేల్ వర్సెస్ కమిషనర్ ఆఫ్ సేల్స్ టాక్స్ , మధ్య ప్రదేశ్ మరియు నాగ్పుర్ , [AIR (1967)SC 344]

ఈ అన్నీ తీర్పులందు , కొత్త చట్టము స్పష్టంగా లేదా అవసరమైన సూచనల ద్వారా , ఈ నిబంధనలు పూర్వపు తేదీ నుండి వర్తించుతాయని తెలియచేస్తే తప్ప , అప్పిలెంటు , ట్రిబ్యూనల్ నందు మొదట దరఖాస్తు చేసిన దగ్గర నుండే , ఈ హక్కు లభ్యమవుతుందని స్పష్టము చేయబడింది మరియు అట్లు ఒసంగగబడిన అప్పీలు చేసుకొనుటకు గల హక్కు క్రొత్త చట్టము ద్వారా స్థానభ్రంశము చేయబడును మరో విధంగా చెప్పాలంటే, సెక్షన్ 173 యొక్క నిబందన ప్రకారము నగదు జామీను జమ చేయకుండానే అప్పీలును దాఖలు చేసుకొనవచ్చును. కాబట్టి ఈ

న్యాయస్థానము యొక్క పై మూడు తీర్పుల ద్వారా ఈ చట్టమునకు సంబంధించిన న్యాయ సూత్రాలు స్వీకరించబడినాయి.

ఫలితంగా ఈ అప్పీలు సఫలమైనది. అప్పిలెంటు యొక్క అప్పీలును కొట్టివేస్తూ ట్రిబ్యూనలు జారీ చేసిన ఉత్తరువులను కూడా కొట్టివేసింది. ఈ విషయం తిరిగి, నగదు జామీను గురించి ఒత్తిడి చేయవలసిన పని లేకుండా , అప్పీలు దాఖలు చేయవచ్చును అన్న ప్రకారము హై కోర్టు తిరిగి విచారించి పరిష్కరించవలసినదిగా కొరడమైనది. ఏది ఏమైన , ఖర్చుల గురించి ఏ ఉత్తరువు చేయబడలేదు.

అప్పీలు అనుమతించబడినది